


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అటవీ చట్టాలు సంస్కరించండి**




శనివారం 31 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 69 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# దేశ వ్యాప్తంగా విజృంభిస్తోన్న కరోనా



కరోనా ప్రపంచాన్ని మరోసారి అతలాకుతలం చేస్తోంది. అమెరికా, సింగపూర్, హాంకాంగ్, థాయిలాండ్ దేశాలలో ఇప్పటికే పలు ఆసుపత్రులు కరోనా కేసులతో నిండిపోయాయి. క్రమంగా భారతదేశంలో కూడా కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశంలో 1,828 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. 15 మంది కరోనాతో మృతి చెందారు. అందులో ఆరుగురు మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారు. గుజరాత్‌లో గురువారం ఆరు కొత్త కేసులు నమోదయ్యాయి. వారిలో 8 నెలల శిశువు కూడా ఉంది. ప్రస్తుతం ఆ శిశువు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కేరళలో మొత్తం 727 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో ఓమిక్రాన్ %జేఎన్% వేరియంట్ %వాఖీ%7 కేసులు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి విజయన్ ధృవీకరించారు.


దేశ వ్యాప్తంగా పెరుగుతోన్న కరోనా

జనవరి నుంచి మహారాష్ట్ర కోవిడ్ పరీక్షలు నిర్వహించగా మొత్తం ఇప్పటి వలరకు 9,500 కి పైగా కేసులు నమోదు అయ్యాయి. గురువారం ఒక్క రోజే 79 కొత్త కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ముంబైలో 373 కేసులు పెరిగాయి. జమ్మూ %ఁ% కాశ్మీర్‌లో గురువారం రెండు కొత్త కేసులు నిర్ధారించారు. అటు

## 1828కి పెరిగిన కేసులు..

ఏపీలోనూ కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా క్రమంగా కరోనా కేసులు పెరుగుతునే ఉన్నాయి.

కరోనాలో అనేక కొత్త రకాలు వస్తున్నాయని %ఔనూ% ఇటీవల తెలిపింది. వీటిలో %చీదీ.1.8.1, జీచీ.1, ఖూ%.2 వంటి వేరియంట్‌లు ఉన్నాయి. ఇవి ఓమిక్రాన్ వేరియంట్‌లు. %చీదీ%.1.8.1 వేరియంట్ ప్రస్తుతం చైనా, అమెరికా తోపాటు కొన్ని యూరోపియన్ దేశాలలో వేగంగా వ్యాప్తి చెందుతోంది. అదే సమయంలో, భారతదేశంతో సహా అనేక దేశాలలో కరోనా %చీదీ.1.8.1, వాఖీ%.7 రెండు ఉప-వేరియంట్ల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కాబట్టి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.



## గొలుసుకట్టు చెరువులే
# వరదలకు అడ్డుకట్ట

### మాన్సూన్ -2025కు సర్వసన్నద్ధతపై సదస్సు

**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**
గొలుసుకట్టు చెరువులతోనే వరద ముప్పును ఎదుర్కోగలమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. వర్షపు నీరు వరద కాలువల ద్వారా నేరుగా చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాల్సినవసరం ఉందన్నారు. నగరీకరణలో చెరువులు, నాలాలు కబ్జాలకు గురి కావడంతో నగరాలు తరచూ ముంపునకు గురౌతున్నాయని అన్నారు.
ఈ వర్షాకాలం ప్రమాదాలను అంచనా వేయడం వాటిని తగ్గించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జాతీయ, రాష్ట్ర స్థాయి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాలు మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అబివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో శుక్రవారం




## మన సైన్యం దాడులను చూసి యుద్ధం
# ఆపాలని వేడుకున్నారు..

ఉత్తర్ ప్రదేశ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (మే 30, 2025న) ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన శుభం ద్వివేది భార్య ఐశాన్యను ప్రధాని మోదీ కలిశారు. ఆమె కళ్లలో కన్నీటిని చూసి ప్రధాని కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాత అక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

హెచ్చరించిన ప్రధాని మోదీ..

పాకిస్థాన్ లోపల వందల మైళ్ల దూరంలో ఉన్న ఉగ్రవాదుల స్థావరాలను మన సైన్యం నాశనం చేశాయని ప్రధాని మోదీ అన్నారు.




## రూ. 3 కోట్ల విలువైన
# హెరాయిన్ పట్టివేత

### ఒకరి అరెస్ట్



**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ సైబరాబాద్ కమిషనరేట్? పరిధిలో భారీగా హెరాయిన్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూ.3 కోట్ల విలువ చేసే కేజీన్నర హెరాయిన్?ను స్వాధీనం చేసుకోగా, రాజస్థాన్? రాష్ట్రంలోని నాగ్?పూర్?కు చెందిన వికాస్? సాహు అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడి నుంచి హెరాయిన్?తో పాటు ఓపీఎం, పోపీ స్ట్రా, డ్రై గాంజాను స్వాధీనం చేసుకున్నట్లు నేడు జరిగిన మీడియా సమావేశంలో సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపారు.


## బీఆర్ఎస్ హయాంలో
# అస్తవ్యస్త పాలన

### రేవంత్ పాలనలో సమస్యలు పరిష్కారం: తుమ్మల
### అధికారులు అవినీతికి దూరంగా ఉండాలి: ఉత్తమ్
### సన్నబియ్యంతో సర్కారుకు మంచిపేరు: కోమటిరెడ్డి

సూర్యాపేట: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ మందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు.




# వరంగల్‌లో ఉగ్ర కలకలం!




### నగరంలో పలుచోట్ల ఎన్ఐఏ తనిఖీలు
### ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణఆలస్యంగా వెలుగులోకి..

వరంగల్, మే 30): తెలంగాణలో ఉగ్రవాదులు పేలుళ్లకు కుట్ర చేస్తున్నారనే సమాచారంతో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) వరంగల్‌లో పలుచోట్ల సోదాలు నిర్వహించింది. ఉగ్ర కుట్రలో ఏపీ పోలీసులు పట్టుకున్న విజయనగరానికి చెందిన సిరాజ్, హైదరాబాద్‌కు చెందిన సమీర్ 20 మందితో సోషల్ మీడియాలో ఓ గ్రూపు ఏర్పాటు చేసినట్లుగా ఎన్ఐఏ గుర్తించింది. సౌదీలో ఉంటున్న అబూ ముసబ్‌తో వీరు కాంటాక్టులో ఉన్నట్లుగా గుర్తించారు. వీరంతా సోషల్ మీడియా గ్రూపులో తరచూ మాట్లాడుకోవడం, చాటింగ్ చేసేవారు. సిరాజ్‌ను విచారించే క్రమంలో సోషల్ మీడియా గ్రూపులో వరంగల్‌కు చెందిన పరహన్ సభ్యుడిగా ఉన్నట్లుగా ఎన్ఐఏ బృందం దృష్టికి వచ్చింది.

# అటవీ చట్టాలు సంస్కరించండి

హైదరాబాద్, మే 30: అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా సౌరగిరి జల వికాసం' పథకం పేరిట పోడు భూములను రైతులు సాగుసద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు – పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్ధవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫైడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం ఇవ్వండి

గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఐటీడీఏ పీఓలను మంత్రి సీతక్క కోరారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఐటీడీఏ పీవోలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఐటీడీఏ పరిధిలో ట్రైబల్ మ్యూజియం, విద్యార్థులకు లైబ్రరీ రీడింగ్ హాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగుల మీద వంతెనల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని, అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు.

# వరంగల్‌లో ఉగ్ర కలకలం!

దీంతో వారం రోజులుగా హైదరాబాద్, వరంగల్‌లలో దర్యాప్తు చేస్తున్నారు. సమీర్ ద్వారా వరంగల్‌కు చెందిన పరహన్‌తో సిరాజ్‌కు పరిచయం ఏర్పడింది. జిహాద్ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికి సిద్ధమవ్వాలని సోషల్ మీడియా గ్రూపులో చాటింగ్‌లు చేసుకున్నట్లు ఎన్ఐఏ తనిఖీల్లో వెల్లడైంది. గత వారం వరంగల్‌లో పరహన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వరంగల్, కాజీపేటలకు చెందిన మరో ఇద్దరి పేర్లు చెప్పినట్లు సమాచారం. ఈ ముగ్గురిని వేర్వేరుగా ఎన్ఐఏ బృందం విచారించింది. అయితే వీరికి ఎలాంటి ఉగ్ర కుట్రలో భాగస్వామ్యం లేదని తేలినట్లుగా స్థానిక పోలీసుల సమాచారం. కాగా ఉగ్ర కుట్రలపై ఎన్ఐఏ తనిఖీల విషయం ఆలస్యంగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది.

# బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

పెట్టుబడుల పేరుతో రూ.150 కోట్లు స్వాహా..!
మే 30, 2025

%హైదరాబాద్ నగరంలో మరొక భారీ స్కాం వెలుగు చూసింది. ది పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థ స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల పేరుతో ఏకంగా రూ.150 కోట్ల మేరకు స్వాహా చేశారు. నగరంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ గణేశ్‌నగర్‌కు చెందిన దంపతులు ది పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థను ఏర్పాటు చేశారు.

ఈ క్రమంలో సిబ్బందిని నియమించుకుని ఏడాది కాలంగా స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే బాండ్ల రూపంలో అధిక లాభాలు వస్తాయంటూ నమ్మబలికారు. కొంతకాలం పాటు కొందరికి లాభాలు సైతం ఇచ్చారు. లాభాలు పొందిన వారు ప్రచారం చేయడంతో వందలాది మంది పెంగ్విన్ సంస్థను నమ్మి రూ.లక్ష నుంచి రూ.కోటి వరకు భారీ ఎత్తున పెట్టు బడులు పెట్టారు.

ఈ నేపథ్యంలో సదరు సంస్థ సెక్యూరిటీ బాండ్ల రూపంలో లాభాలు ఇస్తామని చెప్పి దాదాపు 1500 మంది కస్టమర్ల దగ్గర నుంచి రూ.150 కోట్ల రూపాయల వరకు వసూలు చేసింది. అయితే, ఈ సంస్థ ఇటీవల దుకాణం ఎత్తివేయడంతో బాధితులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# గొలుసుకట్టు చెరువులే వరదలకు అడ్డుకట్ట

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడారు.

నగరాల్లో చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో 61 శాతం చెరువులు కనిపించని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నిర్ధారించిందన్నారు. ఉన్న 39 శాతం చెరువులను కాపాడుకోకపోతే అప్పుడు సంభవించే ప్రకృతి వైపరీత్యాలను అంచనా వేయడం ఎవరి తరం కాదన్నారు.

ఇటీవల బెంగళూరు, ముంబై, ఢిల్లీ వరదలు చెరువులు, నాలాల పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాయి. ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న చెరువు మీటరు లోతు నీటిని అంచనా వేస్తే 4 మిలియన్ లీటర్ల నీటిని నిలువ ఉంచుతుందన్నారు. ఈ లెక్కన పదులు, వందల ఎకరాల పరిధిలో ఉన్న చెరువులు ఎంత నీటిని నిలువరిస్తాయో అంచనా వేయవచ్చునని అన్నారు.

ఈ క్రమంలోనే నగరంలో చెరువుల పరిరక్షణకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులను నిర్ధారించడానికి పెద్దయెత్తున కసరత్తు చేస్తున్నామన్నారు. చెరువుల్లో పూడుకుపోయిన మట్టిని తొలగించి చెరువుల లోతును పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

నగరంలో మొదటి, రెండో తరగతి (పిల్ల కాలువలు) కనుమరుగయ్యాయని మిగిలిన 3, 4 స్థాయి వరద కాలువలు కూడా ఎక్కడికక్కడ కబ్జాలకు గురి అయి కుంచించుకు పోయాయన్నారు. బెంగళూరు వరదలను దృష్టిలో పెట్టుకుని అక్కడి కాలువల కబ్జాలను తొలగించాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రూ. 3 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత

సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపిన వివరాలు ప్రకారం, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి డ్రగ్స్ తెస్తున్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు ధూల్?పేటకు చెందిన సలీం, జల్పల్లికి చెందిన రాజు, మధ్యప్రదేశ్?కు చెందిన గణపత్?లుగా గుర్తించారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. షాద్?నగర్?లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న వికాస్ సాహుతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో దాబా యజమాని సంజుభాయ్?తో కలిసి వికాస్? గంజాయి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల అతడు మరణించడంతో దాబాను వికాస్ సాహు నిర్వహిస్తున్నాడు. దాబాకు వచ్చే వారికి కూడా డ్రగ్స్ విక్రయించినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు.

శంషాబాద్?లోని రాయికల్ టోల్?గేట్ వద్ద భారీగా హెరాయిన్ డ్రగ్స్ పట్టుకున్నాం. షాద్‌నగర్‌లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న సమాచారం రావడంతో అక్కడ నిఘా పెట్టాం. హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ సీజ్ చేశాం. దాబాలో పనిచేసే వంట మనిషి వికాస్ సాహు రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి అతడికి తెలిసిన కస్టమర్స్?కు విక్రయిస్తున్నాడు. రూ. 3 కోట్ల విలువ చేసే హెరాయిన్ అతడి వద్ద పట్టుకున్నాం. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓపీఎం, డ్రగ్స్ తెస్తున్నారు. బస్సు ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. డ్రగ్స్ విక్రయంలో ప్రమేయం ఉన్న మరో ముగ్గురి పేర్లను వికాస్ సాహూ విచారణలో తెలిపాడు. సలీం, రాజు, గణపత్ అనే ఈ ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. త్వరలోనే పట్టుకుంటాం." –అవినాష్ మహంతి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

# సింగరేణిలో జూన్ 1 నుండి వనమహోత్సవం

**సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు**
**"నీటి బిందువు – జలసింధువు" లో ఇప్పటికే పూర్తయిన 48 నూతన చెరువుల నిర్మాణం**
**25కి పైగా చెరువుల్లో పూడిక తీత**
**మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తిచేయాలి**
**సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు**




**హైదరాబాద్ మే 30 (అక్షరం న్యూస్)**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు–జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా.. ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు.
వర్షాకాలంలో కొత్తగా ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.
సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి "పా" కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం సీపీపి ఎ.మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు ఇంకా వివిధ

## మన సైన్యం దాడులను చూసి యుద్ధం
# ఆపాలని వేడుకున్నారు..

మన సైన్యం దాడులను చూసి చివరకు పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రతి ఉగ్రదాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుందని ప్రధాని మోదీ 3 కీలక అంశాలను ప్రకటించారు. ఉగ్రవాదం విషయంలో సమాధానం ఇచ్చే సమయం, పద్ధతి, షరతులను మన సైన్యమే స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిని భారత్ ఒకే దృష్టితో చూస్తుందని, ఇకపై పాకిస్థాన్ ఆట ఎక్కువ కాలం కొనసాగదన్నారు.

ఆపరేషన్ సిందూర్ రూపంలో..

ప్రధాని మోదీ ఇంకా మాట్లాడుతూ.. ఈ అభివృద్ధి కార్యక్రమం ఏప్రిల్ 24న జరగాల్సి ఉందని, కానీ పహల్గామ్ ఉగ్రదాడి కారణంగా కాన్పూర్ పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన పిరికి ఉగ్రదాడిలో కాన్పూర్ కుమారుడు శుభం ద్వివేది కూడా ప్రాణాలు కోల్పోయాడని, ఆ క్రమంలో మనమందరం కుమార్తె ఐశాన్య బాధ, కోపాన్ని అనుభవించామని గుర్తు చేశారు. దీనికి ఆపరేషన్ సిందూర్ రూపంలో మన కూతుళ్ల బాధ, కోపంపై రివేంజ్ తీర్చుకున్నట్లు చెప్పారు ప్రధాని మోదీ
ఇకపై శత్రువు ఎక్కడ ఉన్నా బెదిరిపోతాడని కాన్పూర్ భాషలో చెప్పారు మోదీ. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశం స్వదేశీ ఆయుధాల శక్తిని, మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రపంచం చూసిందన్నారు. మన భారతీయ ఆయుధాలు, బ్రహ్మోస్ క్షిపణి శత్రువు ఇంట్లోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించాయని గుర్తు చేశారు. లక్ష్యాన్ని నిర్ణయించిన చోట పేలుళ్లు జరిగాయని, స్వావలంబన భారతదేశం సంకల్పం నుంచి మనకు శక్తి వచ్చిందని స్పష్టం చేశారు. కాన్పూర్‌కు చెందిన 31 ఏళ్ల శుభం ద్వివేది ఈ ఏడాది ఫిబ్రవరి 12న ఐశాన్యను వివాహం చేసుకున్నాడు. ఏప్రిల్ 22న, వీరు కాశ్మీర్ సందర్శించడానికి వెళ్లినప్పుడు, బైసారన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో శుభం ద్వివేది సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు.

# వెంటలేటర్ పై ఉన్న గిరిజన యువతికి ఆసుపత్రి సిబ్బంది ప్రాణదానం

**భద్రాచలం మే 30 (అక్షరం న్యూస్)**

భద్రాచలం, చర్ల ఆసుపత్రుల వైద్య సిబ్బందిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఐటీడీఏ పీ ఓ రాహుల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు శుక్రవారం అబినందించారు.
రెండు నెలల పాటు భద్రాచలం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చికిత్స అందించి పురుగుల మందును సేవించిన ఒక మహిళకు భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది ప్రాణం పోశారు. వివరాల్లోకెళ్తే, చర్ల మండలం లక్ష్మీ కాలనీకి చెందిన 22 ఏళ్ల మడకం శిరీష అనే మహిళ మోనోక్రోటోఫోస్ అనే పురుగుల మందును రెండు నెలల క్రితం ఏప్రిల్ ఒకటవ తేదీన త్రాగి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లకు వెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి, కడుపులో ఉన్న పురుగుల మందును కొంత బయటకు తీశారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. విషపూరితమైన మోనోక్రోటోఫోస్ పురుగుల మందు అప్పటికే ఊపిరితిత్తులపై కొంత ప్రభావం చూపించగా కొన ఊపిరి తో ఉన్న ఆమెను ఊపిరి తిత్తుల వైద్యులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రెండు నెలల పాటు వెంటలేటర్ పై చికిత్స అందించి ఆ మహిళ ప్రాణాన్ని నిలబెట్టారు. ఆమెను డిస్చార్జ్ చేసే క్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి ఆమెకు చికిత్స చేసిన డాక్టర్ జగదీష్ మరియు ఇతర వైద్య సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భద్రాచలం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ను అభినందించారు. రెండు నెలలు కష్టపడి వెంటిలేటర్ పై ఉన్న మహిళకు ఊపిరి పోసినందుకు భద్రాచలం వైద్య సిబ్బందిని మరియు వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స చేసినందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, జిల్లా ఆసుపత్రుల ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్పూర్తితో రోగుల పట్ల అంకిత భావంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు రెండు నెలలు రేయింబవళ్లు ఎంతో ఓపికతో చికిత్స చేసి తన బిడ్డను కంటికి రెప్పలా కాపాడిన భద్రాచలం వైద్య సిబ్బందికి శిరీష తండ్రి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు. " నా కూతురికి పునర్జన్మ ప్రసాదించిన భద్రాచలం , చర్ల వైద్యులకు, వైద్య సిబ్బందికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనూ " అని ఆనందభాష్పాలతో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.



# గర్భవతులలో రక్తహీనతను అరికట్టాలి

**ప్రతి గర్భవతికి ప్రసవ ప్రణాళికను సిద్ధం చేయాలి**
**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి**

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూలు ప్రతినిధి మే 30**

ప్రతి గర్భవతికి కచ్చితంగా వైద్యాధికారి సూచన మేరకు12 వారాలతర్వాత ప్రసవ ప్రణాళికను తయారుచేసి అమలు పరచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె .వి స్వరాజ్యలక్ష్మి ఆశ నోడల్ పర్సన్స్ కు సూచించారు.శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులలోరక్తహీనతను అరికట్టడంలో కుటుంబ సభ్యుల సహకారంతీసుకోవాలనిసూచించారు.గర్భవతులు ప్రతిరోజు ఐరన్ ఫోలిక్ కాల్షియం మాత్రలు కచ్చితంగా వేసుకునే విధంగా గర్భవతికి ముఖ్యంగా భర్తకు ,ఇతర కుటుంబ సభ్యులకు అవగాహనకలిగించాలనితెలియజేశారు.గర్భవతులలోరక్తహీనతనుఅరికట్టడం వల్ల ముందస్తు ప్రసవాలు, గర్భ స్రావాలను,తక్కువ బరువుతో శిశు జననాలనుఅరికట్టగలమనితెలియజేశారు.హైరిస్కు గర్భవతులను సురక్షిత మాతృత్వం పొందే వరకు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆశ నోడల్ పర్సన్స్ కిసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్,ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, రేనయ్య, మంగమ్మ,శివ కుమార్, కోట్రనిరంజన్, జిల్లాలోని ఆశనోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

# పీవీకే 5 గని సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఐ ఎన్ టీ యు సి నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 29 /అక్షరం న్యూస్ -:**
పీవీకే 5 గని లో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకునేందుకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టీ యు సి పిట్ కమిటీ నాయకులు గనిలోకి దిగి కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుకోవడం జరిగినది. కార్మికులు యూనియన్ నాయకులతో ఈ క్రింది సమస్యలను ప్రస్తావించడం జరిగినది.
1.రెక్సిన్ క్యాప్సుల్స్ తో వేసే బోల్ట్స్ ను డ్రిల్లింగ్ మెషిన్ తో కాకుండా బోల్టర్ మెషిన్ తో వేయించాలి. ఒకవేళ డ్రిల్లింగ్ మెషిన్ తో వేయించి నట్లు ఐతే కార్మికులకు పనిభారాన్ని తగ్గించాలి.
2.సీఎం డిస్ట్రిక్ట్ లో పని చేసే కార్మికులకు అందుబాటులో డ్రింకింగ్ వాటర్ పాయింట్ ను ఏర్పాటు చేయాలి.
3.మ్యాన్ రైడింగ్ కు సంబందించి వీల్స్ కు వాడే లైనర్స్ ను సరిపడ తెప్పించాలి.మరియు మ్యాన్ రైడింగ్ సిబ్బందికి ప్లే డే సౌకర్యం కల్పించాలి. 4.10డిప్ 112లెవెల్ లో వున్న స్విచ్ లపై వాటర్ పడకుండా తగిన ఏర్పాటు చేయాలి.
తదితర డిమాండ్లపై గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చి ఆ సమస్యలపై చర్చించడం జరిగినది. దీనిపై మేనేజర్ వెంటనే స్పందించి వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, సకినాల సమ్మయ్య, చిలక. రాజయ్య, వల్లలా సంబమూర్తి, కొమ్ము సాంబయ్య, బాలు, సంపత్, శ్రీనివాస్, కుమ్మరి రాజేష్, బాలాజీ, శంకర్, శేషగిరి, రామకృష్ణ, వినోద్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మత విధ్వంసమే ఆలయాల ధ్వంసానికి కారణమా .?



**ఓదెల/ పెద్దపల్లి మే 30(అక్షరం న్యూస్)**
దేవాలయం అంటే భగవంతుడి నివాసం. హిందూధర్మానికి ఆధారం, ఆలంబన ..అలాంటి పవిత్రమైన ఆలయాలపై సామాజిక కార్యకర్త రాగిణి మంగ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ
గతంలో ఎప్పుడు లేని స్థాయిలో దాడులు జరుగుతున్నాయి . భక్తుల మనోభావాలు తీవ్రస్థాయిలో దెబ్బ తినేలా వరుస సంఘటనలు తెలంగాణ లో చోటుచేసుకుంటున్నాయి. దాడులు., సంఘటలను పరిశీలిస్తే ఉద్దేశ పూర్వకంగానే హిందూ దేవాలయాల మీద ముష్కర మూక విరుచుకుపడుతున్నారనే సందేహాలు రేకెత్తుతున్నాయి..గతంలో పాతబస్తీ పరిసర ప్రాంతాలకే పరిమితమైన దాడులు ...నేడు మన పరిసర గ్రామాలకి పాకాయి .. తాజాగా ....పొత్కపల్లి లో గ్రామాన్ని కాపాడే గ్రామ దేవతగుడిలోనే ధ్వంసం జరగడం దాడుల తీవ్రతకు అద్దం పడుతుంది . పోచమ్మ గుడిలోనే ధ్వంసానికి...పాల్పడటం చిన్న విషయంగా చూడలేము .. ధ్వంసం వెనక ఎలాంటి కుట్ర ఉన్నా .. దానిని ఛేదించి ప్రజలకి తెలియజేయాల్సిన అవసరం ఉంది.. ఇటీవల పోత్కపల్లి లో సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా జరిగింది ..సీసీ కెమెరా ల నిఘా నీడలో ఉన్న పొత్కపల్లిలో, ప్రధానమైన ప్రాంతం లో ..నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశంలో
ఉన్న దేవాలయంలో ఇలాంటి చర్యకు పాల్పడడం ఆశ్చర్యం కలిగించడమే కాదు హిందూ భక్తులని ఆవేదనకు గురి చేస్తుంది .. అసలు ఇది ఎవరి పని .దీని వెనుక ఎవరు ఉన్నారు ..ఎందుకు ఇలాంటి దాడులు జరుగుతున్నాయి .. ఇది కేవలం ఆకతాయిల పనేనా లేక గ్రామాల్లో మత విద్వేషాలు సృష్టించడానికి కుట్రలు జరుగుతున్నాయా...?
అనేది తేల్చాల్సిన అవసరం ఉంది.. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడడంతో పాటు,
గుడులను, బడులను, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం పోలీసు శాఖ బాధ్యత అని ఇలాంటి దాడులు జరిగినప్పుడు హడావిడి చేయడమే తప్ప దాని మీద ఎలాంటి పురోగతి సాధించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో జరిగిన సంఘటనపై ఇప్పటివరకు నిందితులను పట్టుకోలేకపోయారని ఇప్పటికైనా రక్షణ శాఖ. సీసీటీవీ ఫుటేజ్ ని పరిశీలించి, ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది...పోలీసులు ఈ విషయాన్నితీవ్రంగా పరిగణించి.. ఈ ధ్వంసం పై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలి...భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. అప్పుడే ఇలాంటి దాడుల్ని కొంతవరకైనా ఆపగలం వెంటనే దీనిపై సమగ్రమైన విచారణ చేసి దోషులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేసిన
రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి
సామజిక కార్యకర్త
జీలకుంట







# ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లావాసికి సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ పత్రం మంజూరు..

**నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్సకు రూ. 75,000 కేటాయింపు.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీ నగర్ కు చెందిన కొలకాని పరిమళ అత్యవసర వైద్య చికిత్స కు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ. 75 వేలకు ఎల్ వోసీ పత్రం మంజూరైంది. ఇటీవల బాధితురాలు ఎంపీ ని కలిసి మోకీళ్ళ నొప్పితో చాలా ఇబ్బంది పడుతున్నానని, ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంది. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి.. ప్రత్యేక శ్రద్ధ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75,000లను మంజూరు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నపునేని వెంకటేశ్వర రావు పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన..టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: గంగారం గ్రామం లో అన్నపునేని వెంకటేశ్వర రావు మృతి చెందగా వారి పార్థివ దేహానికి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులుఅర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## దొడ్డా శ్రీనివాసరావు ని పరామర్శించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: బేతుపల్లి గ్రామం లో దొడ్డా శ్రీనివాసరావు ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## మన్నేని సత్యనారాయణ ని పరామర్శించిన.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: బేతుపల్లి గ్రామం లో మన్నేని సత్యనారాయణ ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**300 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు ఆపదమిత్ర శిక్షణ..**
**ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్.**
**ఆపద మిత్రలు వారి పరిధిలో ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలి..**
**జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా ఆలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పున:రుద్ధరించగలిగామని తెలిపారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అధికారులు హెచ్చరించి నప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు. ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు.పస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నా మని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారుప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవు తుందని కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్రలు వారి మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు.

లిఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రైయినర్స్ మాట్లాడుతూలి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు.12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు. విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియ జేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీ లో కూలర్లు ఏర్పాటు..**
**పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు.

అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**
**చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ.**
**పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి..**
**కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన.మంత్రి తుమ్మల..**







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.

అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు.

ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్యాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు.

టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు.

కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం... బ్రిడ్జి పై నుండి వైరా నదిలో పడిన కారు..

**బతికి బయటపడిన ఒకే కుటుంబ సభ్యులు...**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 /వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జిపై ఐరన్ లోడు తో లారీ ఎదురుగా కారును డీసీఎం వ్యాన్ ను డీ కొట్టటంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంలో ఐరన్ లోడు లారీతో పాటు కార్ బ్రిడ్జి పైనుంచి కిందకు పల్టీ కొట్టాయి తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్నా కారు డీసీఎం వ్యాన్ ను ఖమ్మం వైపు నుంచి తల్లాడ వైపు వెళ్తున్న ఐరన్ లోడ్ తో వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టడంతో కారుతోపాటు లారీ బ్రిడ్జి పైనుంచి పల్టీ కొట్టాయి ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తోపాటు కారులో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి కారులో ప్రయాణిస్తున్న మరో మహిళ తోపాటు ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

ఈ ఘోర ప్రమాదంలో ప్రమాదం నుంచి గాయాలతో బయటపడటంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు ప్రమాదం కారణంగా ప్రధాన రహదారిపై గంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.

# కనకగిరి గుట్టలో సఫారి ట్రెక్కింగ్ చేసినమంత్రి తుమ్మల..వివ్ పాయింట్ వద్ద కనకగిరి గుట్టల అందాలను వీక్షించిన తుమ్మల...







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఏకో టూరిజం పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు..టూరిజంకు పక్క రాష్ట్రాల నుండి టూరిస్టు లు వచ్చేలా అభివృద్ధి చేయ్యాలని పలు సూచనలు చేదారు..అనంతరం కనకగిరి గుట్టల్లో సఫారి ట్రెక్కింగ్ నిర్వహించి వివ్ పాయింట్ వద్దకు చేరుకొని కనకగిరి గుట్టలు అందాలను వీక్షించారు...కాకతీయుల కాలం నాటి నిర్మించిన ఆలయంలో వీరభద్రుని దర్శించుకొని పూజలు నిర్వహించారు...

# ప్రభుత్వ పాఠశాల లకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**ఓదెల/ పెద్దపల్లి మే 30(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సందింబందించిన పాఠ్య పుస్తకాల పంపిణీ నీ ప్రారంభించిన ఎంఈఓ వై రమేష్ . ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలకు ఓదెల మానవ వనరుల కేంద్రం నుండి ప్రారంభించినట్లు ఓదెల ఎం ఈఓ వై. రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు.



# దళిత రైతుల పట్టా భూముల అన్యాక్రాంతం చేయడంపై కృష్ణారెడ్డి ఆందోళన

**-రాగంపేటలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం**

**చొప్పదండి /కరీంనగర్,మే 30 (అక్షరం న్యూస్)**

ఎలాంటి క్రయ విక్రయాలు లేకున్నప్పటికీ రాగం పేటకు చెందిన పేద దళిత మహిళా రైతు భూమిని ఇతరుల పేరుపై నమోదు చేయడం తెలంగాణ రెవెన్యూ అధికారు లకే చెల్లుతుందని
తక్షణం సదరు దళిత రైతు భూమి రికార్డులు సరిదిద్దాలని
చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను డమాండ్ చేశారు.

మండలంలోని రాగంపేట గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ అయినా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో వివక్ష రోజురోజుకు కొత్త రూపు సంతరించుకుంటుందని ఉన్నోడికి ఒకన్యాయం లేని వాడికి మరో న్యాయం పరిపాటిగా మారిందని సమాజంలోని నిరుపేదలకుచేయూతనివ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారి యొక్క ఆస్తులను హక్కులను హరించడం కంచే చేను మేసిన చందంగా ఉందని విరుచుకుపడ్డారు.
నిరుపేద దళితులకు నీరందించే కోమటికుంట ను నింపాలని దళిత ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం కు వినతి పత్రం ఇచ్చినప్పటికీ బిజెపి జిల్లా అధ్యక్షులు పర్యటించి డిమాండ్ చేసినప్పటికీ స్థానిక ఎంఎల్ఏ స్పందించడంలేదంటే
ప్రభుత్వ యంత్రాంగం ఎవరికోసం పనిచేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.
ధనవంతులు ఉండే బజార్లలో నిత్యం నీటి సరఫరా జరుగుతుంటే దళితులు మాత్రం నీటి కోసం ఎదురు చూడడం 21వ శతాబ్దపు వింతగా మారిందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సమా వేశం లో నాయకులు
ప్రజలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి, మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, జేరిపోతుల వెంకటయ్య, గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్, ధీకొండ ప్రభాకర్, దండే వెంకటేష్ , అజయ్, మధుకర్, కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు
డీకొండ ప్రభాకర్, మధుకర్, తిరుపతి, రాకేష్, శ్రీకర్,సంజయ్,చరణ్, రామిళ్ల సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలిలిజూన్ 3 నుంచి మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణలిలిరెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే-30 అక్షరం న్యూస్**

భూ భారతి చట్టం కింద ప్రజల నుంచి వచ్చే భూ సమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో అవినీతికి ఆస్కారం ఉండవద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై అదనపు కలెక్టర్ డి. వేణు తోలి కలిసి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఎలిగేడు మండలం పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలంలో అధికంగా సేత్వార్లో సమస్య ఉందని, వీటిన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. సేత్వార్లో లో విస్తీర్ణం ఎక్కువకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా మిగిలిన మండలాల్లో కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. జూన్ 3 నుంచి జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, రెవెన్యూ సదస్సులు ముగిసే నాటికి సేత్వార్లో సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. సాదా బైనమా కేసులు గతంలో 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోకుండా కొత్తగా సాదా బైనమా దరఖాస్తులు వస్తే తీసుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు పనిచేయాలని ఎక్కడ అక్రమాలకు అవినీతికి పాల్పడడానికి వీలు లేదని, ఎవరైనా అధికారులు అవినీతి చేస్తున్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసిల్దార్ వద్ద పెండింగ్ రేషన్ కార్డు దరఖాస్తులను అర్హత మేరకు పరిష్కరించి లబ్ధిదారులకు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య , సురేష్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తససిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో కవితకు ఘన స్వాగతం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జర్నలిస్ట్ మునీర్ కుటుంబాన్ని పరామర్శించడానికి మంచిర్యాల వెళుతున్న ఎమ్మెల్సీ కవితకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఘన స్వాగతం లభించింది. తెలంగాణ జాగృతి నాయకులు పెంట రాజేష్ అందు సదానందం ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు కార్యకర్తలు, టపాకాయలు పేల్చారు. ఎమ్మెల్సీ కవిత చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కార్యకర్తలతో కాసేపు మాట్లాడి తిరిగి మంచిర్యాల బయలుదేరి వెళ్లారు.

## పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 30:**

మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో స్టాక్ రిజిస్టర్లు, ఇన్వెస్లు, రైతు రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, షాపు లైసెన్ తో పాటు ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాపుల యాజమానులను హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే ఎట్టి పరిస్థితుల్లో అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని అన్నారు, వెంటనే పోలీస్ శాఖ లేదా వ్యవసాయ అధికారులకు సమాచారం తెలియజేయాలని వారు కోరారు కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస రెడ్డి, డిటి శంకర్, ఇన్స్పెక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు..

### హాజరైన ఉద్యమ నాయకులు కె.వి.కృష్ణారావు, నాచారయ్య..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ తొలి ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన నారపోగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ, వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్, శ్రావణ్, తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్, ఉద్యమకారులు రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎన్ టి పి సి సాయి సేవా సమితిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఐటి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలాని కవిత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సాయి సేవా సమితి లో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్పట్ల విద్యాసాగర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ 3వ డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి , 4వ డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ , బయ్యపు అశోక్ రెడ్డి గ, సమ్మి రెడ్డి , బుర్ర నరసయ్య గౌడ్ పాల్గొన్నారు. కొలను కవితా రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడి పేద ప్రజలకు అన్నదానం చేశారు.

## షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

### లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర... బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30/ వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒక ప్రకటనలో ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంటలో ఇల్లుకడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తదానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకుల రెండవ వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో

### కుట్రలకు వ్యతిరేకంగా ఇంటర్ స్పాట్ కేంద్రాలలో నల్ల బ్యాడ్జిలతో ,నల్ల చొక్కాలతో నిరసన.. టిజీ జెఎల్ ఏబి475 ఏఎస్ఎస్ఎన్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30/ వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకులకు రావలసిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కుట్రలు చేస్తున్న కొంతమంది వ్యక్తులకు వ్యతిరేకంగా, ఈ నెల 31 /5 /2025 మరియు 01/06/2025 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంక కేంద్రాల వద్ద, నల్ల బ్యాడ్జిలతో , నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 ,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, డాక్టర్ వస్కుల శ్రీనివాస్, డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ తెలిపారు.20 సంవత్సరాల పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చర్స్ గా పని చేస్తూ, జీవో నెంబర్ 16 ప్రకారం మే 3 , 2023 వ సంవత్సరంలో రెగ్యులర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల విధులు చేపట్టడం జరిగిందని ,గత సంవత్సరం మొదటి సంవత్సరం వార్షిక ఇంక్రిమెంట్ తీసుకోవడం జరిగిందని, మే ,04 /2025 వ తేదీతో ఎటువంటి రిమార్కులు లేకుండా రెండు సంవత్సరాల ప్రొబిషనరీ పిరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని ,ఈ నేపథ్యంలో పై అధికారుల నుంచి ఎటువంటి లిఖితపూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ ,కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో కుట్రపూరితంగా వాట్సాప్ మెసేజ్ లతో నూతన అధ్యాపకులకు సహజంగా రావలసిన రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయకుండా కుట్రలు పన్నారని, ఈ వ్యక్తులే గతం నుంచి కూడా ఇంటర్ విద్యను శాసించాలని, రాజ్యాంగేతరశక్తులుగా మారారని, బినామీలుగా మారి ఇంటర్ విద్యను గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తున్నారని ,వీరి కుట్రలు నిరసిస్తూ ఈనెల 31/05/2025 %ు% 01/06/2025 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలియజేస్తామని, ,01/06/2025 తేదీ నాడు లంచ్ అవర్ లో ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో క్యాంప్ ఆఫీసర్లకు, రెండవ వార్షిక ఇంక్రిమెంట్ గురించి వినతి పత్రాలు అందజేస్తామని తెలుపుతూ,31, ఏపీ సభఆర్డినేట్ సర్వీసు 1996, రూల్ నెంబర్ 18 ప్రకారం, రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారి ,రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయాల్సిందేనని, ప్రొఫెషనరీ డిక్లరేషన్ వంటి మొదలైన కార్యక్రమాలు చేపట్వాల్సిన బాధ్యత యజమానిది, కానీ పనిచేసే ఉద్యోగిది కాదని తెలుపుతూ, ఈ విషయంపై గత సంవత్సరం నుంచి గౌరవ ఇంటర్ విద్యాధికారులు దృష్టికి తమ సంఘం ద్వారా తెలియజేయడం జరిగిందని తెలుపుతూ, గౌరవ ఇంటర్ విద్యా ఉన్నతాధికారి ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ, కొన్ని కళాశాలలో నూతన అధ్యాపకులకు రెండవ వార్షిక ఇంక్రిమెంటును ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన గౌరవ ప్రిన్సిపాల్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరికి విన్నవించుకున్నారు.

## ఐఎన్టీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్:**

ఐ ఎన్ టి యు సి ఆర్జి-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ సి ఎం ఎల్ యు- ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ మరియు మినిమం వేజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఆర్జీ-3 ఏ పి ఏరియా లోని ఓసీపీ -1, ఓసీపీ -2,ఏ ల్ పీ,సీ హె పీ మరియు జీఎం కార్యాలయాలలో కేకులు కట్ చేసి ఆయా మైన్స్ మీద మైసమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసిపి టు పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, కేంద్ర కమిటీ సభ్యులు మడ్డి రాజ్ కుమార్,ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మల్లన్న, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కె ఎన్ చారి, బ్రాంచ్ సెక్రటరీలు, సత్రం సమ్మన్న, సందెల కుమార్, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు, బుద్దే సదానందం, సేఫ్టీ కమిటీ సభ్యులు, మండల రమేష్, ఓడేటి చంద్రశేఖర్, అబ్దుల్ ఖాసిం, మైన్స్ కమిటీ సభ్యులు, రాళ్ల బండి రవీందర్ ,బుచ్చన్న, వెంకన్న యాదవ్,అంజన్న , సీనియర్ కాంగ్రెస్ ఐఎన్టీయూసీ సభ్యులు గిరవేణి కొమరన్న, బండ సమ్మయ్య, తిరుపతి రెడ్డి, సమ్మిరెడ్డి, బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు..



## నేరాల నియంత్రణకై విజిబుల్ పోలీసింగ్ అవసరం డిసిపి కరుణాకర్

ఓదెల/ పెద్దపల్లి మే30 (అక్షరం న్యూస్)



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి పి కరుణాకర్ తనిఖీలు భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరా ల ను పరిశీలించారు అదేవిధంగా, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి బాధితుల సమస్యను తెలుసుకొని బాధితులకు భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఎస్ఐ దీకొండ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని డిసిపి గారు అధికారులకు సూచించారు. అనంతరం డిసిపి గారు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటినారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ ఎస్ఐ దీకొండ రమేష్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదినోత్సవం




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు ముందు శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీనగర్ లోని ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ పిల్లల అనాథ ఆశ్రమంలో 25 కేజీ బియ్యం మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు కి ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని రానున్న కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణకు ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగం లేకుండా చేస్తున్న మంత్రివర్యులు రోజుకు 18 గంటలు కష్టపడుతూ పని చేస్తున్నారని వారి సేవల గురించి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్ లీగల్ సెల్ కన్వీనర్ ముష్కే రవికుమార్ మిడిదొడ్డి వరలక్ష్మి తాజుద్దీన్ బాబా జవాజి శ్రీనివాస్ పాత అశోక్ పద్మజ కాదాశి శేఖర్ యాకూబ్ ఉమర్ బోయిన శ్రీనివాస్ సౌభాగ్య శ్రీకాంత్ వెంకట్ పల్లవి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మాదేలేశ్వరా జాతరకు రావాలని గుజ్జుల రామక్రిష్ణరెడ్డికి ఆహ్వానం



పెద్దపల్లి టౌన్ మే 30 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ రజక సంఘము అధ్యక్షులు బొడ్డుపల్లి రామూర్తి శ్రీ మాదేలేశ్వరా జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణరెడ్డికి నివాసంలో వారికీ ఇవ్వడం జరిగింది నూతనంగా రజక కుల సంఘము అధ్యక్షులుగా నియమితులైన బొడ్డపల్లి రామూర్తికి గుజ్జుల రామకృష్ణారెడ్డి శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో వారితో బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం ఓబీసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ గర్రెపల్లి నారాయణస్వామి పర్స సమ్మయ్య గాదె రంజిత్ రెడ్డి బెజ్జంకి దిలీప్ రాపర్తి గోపి బొడ్డుపల్లి శ్రీనివాస్ గుడికందుల సాయి సందీప్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి శ్రీధర్ బాబు

**- మండల కాంగ్రెస్ నాయకులు**

**- ఘనంగా ఐటీ శాఖ మంత్రి జన్మదిన వేడుకలు**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్:



రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తున్న వ్యక్తి రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్యం ఆధ్వర్యంలో 10 కిలోల బర్డే కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపి 500 మంది పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డా బాపు, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్,మండల అధ్యక్షులు రోడ్డ బాపు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్యల శ్రీనివాస్ , టౌన్ అధ్యక్షులు కాటం సత్యం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, దాసరి శివ ,మాజీ ఎంపీపీలు ఆరేళ్ళీ దేవక్క కొమురయ్య గౌడ్,కొరకొప్పుక నీరజ తులసిరాం గౌడ్, మాజీ జడ్పీటిసిలు గంట వెంకట రమణారెడ్డి, ఎల్లె శశిరేఖ రాంమూర్తి ,మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, తీగల సమ్మయ్య, కొట్టే సందీప్, మాజీ సర్పంచ్లు బి.వి స్వామి గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, బుద్దార్తి బుచ్చయ్య , దేవుని రజిత శ్రీనివాస్, ఎరుకల బాబురావు బీసీ సెల్ ప్రెసిడెంట్ బండారి సదానందం ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కండే పోషం ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె నరేష్, బంకు మల్లేష్,రమేష్ కన్న, నరేష్ యాదవ్,ఉడుత శంకర్,ప్రవీణ్, చందు,నవీన్,వెంకటేష్, రామనారాయణ, గాజుల శ్రీనివాస్,కల్వల శంకర్, కావేటి పాండు, లొంక కేసారం గ్రామ అధ్యక్షులు వీరాగోని శ్రీనివాస్ గౌడ్,అజయ్, మహిళా నాయకురాలు రాధ రెడ్డి, మల్లీశ్వరి,రాళ్ళ బండి ఉమా,సరిత ,కెక్కర్ల స్వరూప,జాగరీ రజిత, శ్రీమతి రెడ్డి,మున్ని, మొగిలి రేణుకా,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి సీనియర్ మేనేజర్ రఘునాథన్ కు ఆత్మీయ సన్మానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టు హెచ్ఆర్ విభాగంలో సీనియర్ మేనేజర్ గా కొనసాగిన ఆర్ రఘునాథన్ పదవి విరమణ పొందుతున్నారు, ఈ సందర్భంగా శుక్రవారం రోజున పలువురు సీనియర్ అధికారులు ఉద్యోగులు ఆయన ను ఆత్మీయంగా సన్మానించారు, ఎన్ టి పి సి హెచ్ఆర్ విభాగంలో ఎస్టేట్ అధికారిగా 8 సంవత్సరాలపాటు కొనసాగి ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్నారు, ఎన్ టి పి సి ఉద్యోగుల క్వాటర్ల కేటాయింపులో నిష్పక్షపా తంగా వ్యవహరించారని సంస్థ నిబంధనలకు కట్టుబడి ఉద్యోగులందరికీ సేవలందించారని ఈ సందర్భంగా పలువురు అధికారులు కొనియాడారు , పదవి విరమణ పొందుతున్న రఘునాథన్ ఎన్టిపిసి దాద్రి ప్రాజెక్టు, కెహల్గాం ప్రాజెక్టుతో పాటు రామగుండం ఎన్ టి పి సి లో పని చేసి గుర్తింపు పొందారు, రఘు నాథన్ మాట్లాడుతూ ఎన్ టి పి సి సంస్థ లో పనిచేయడం గొప్ప వరమని ఉద్యోగులందరూ క్రమశిక్షణతో పనిచేసే సంస్థ అని అన్నారు, ఇంతకాలం తనకు సహకరించిన తోటి అధికారులు ఉద్యోగులు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టు హెచ్ఆర్ విభాగంలో సీనియర్ మేనేజర్ గా కొనసాగిన ఆర్ రఘునాథన్ పదవి విరమణ పొందు తున్నారు, ఈ సందర్భంగా శుక్రవారం రోజున పలువురు సీనియర్ అధికారులు ఉద్యోగులు ఆయనను ఆత్మీయంగా సన్మానించారు, ఎన్ టి పి సి హెచ్ఆర్ విభాగంలో ఎస్టేట్ అధికారిగా 8 సంవత్సరాలపాటు కొనసాగి ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్నారు, ఎన్ టి పి సి ఉద్యోగుల క్వాటర్ల కేటాయింపులో నిష్పక్షపాతంగా వ్యవహరించారని సంస్థ నిబంధనలకు కట్టుబడి ఉద్యోగులందరికీ సేవలందించారని ఈ సందర్భంగా పలువురు అధికారులు కొనియాడారు , పదవి విరమణ పొందుతున్న రఘునాథన్ ఎన్టిపిసి దాద్రి ప్రాజెక్టు, కెహల్గాం ప్రాజెక్టుతో పాటు రామగుండం ఎన్ టి పి సి లో పని చేసి గుర్తింపు పొందారు, రఘు నాథన్ మాట్లాడుతూ ఎన్ టి పి సి సంస్థ లో పనిచేయడం గొప్ప వరమని ఉద్యోగులందరూ క్రమశిక్షణతో పనిచేసే సంస్థ అని అన్నారు, ఇంతకాలం తనకు సహకరించిన తోటి అధికారులు ఉద్యోగులు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కష్టజీవుల కలం యోధుడు కామ్రేడ్ మునీర్‌కు విప్లవ జోహార్లు.

**- ఐ కృష్ణ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు**




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం మరియు సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు రామగుండం రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం కామ్రేడ్ మునీర్ సంతాప సభ ను గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో నిర్వహించారు. సభకు ముందు కామ్రేడ్ మునీర్ చిత్రపటానికి పూలమాలలో వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన లిసంతాప సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ.లి మాట్లాడుతూ ..కమ్యూనిస్టుఉద్యమ నాయకుడు సీనియర్ జర్నలిస్టు కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం డి మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారని పోరాటాల పురిటిగడ్డ మందమర్రిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారని విద్యార్థి దశలోనే ఆయన విద్యార్థి సమస్యలపై ఉద్యమించారన్నారు. ఆ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ పోరాట ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఎండి మునీర్ 1979లో సింగరేణి ప్రాంతంలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారని 1980 లో మందమర్రి లో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకు వెళ్లిన ఆయన అనేక సవాళ్లను అధిగమించి 1985లో జైలు నుండి విడుదలయ్యారు అనంతరం ఆయన విలేకరిగా ప్రాతికేయా ప్రస్తానాన్ని ఆరంభించారు. అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఎండి మునీర్ సింగరేణి కార్మికుడిగా క్లర్క్ ఉద్యోగంలో చేరాడు కోల్బెల్టు ఏరియాలోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావ రిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికు లను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు కార్మికులలో పోరాట చైతన్యాన్ని రగిలించాడు సింగరేణిలో ఉద్యోగాన్ని 8 సంవత్సరాల ముందుగానే వదిలేసి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలపై కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతును సురగొన్నాడు కోల్ బెల్టు ప్రాంతాలలో అధికార పార్టీలకు ఉతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేదల ప్రజాపక్షం వహించి గుర్తింపు పొందాడు తెలంగాణ ఉద్యమం ముమ్మొత్తున సాగుతున్న సందర్భంలో వేలాదిమంది సింగరేణి కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కు నాయకత్వం వహించారు. ముందుండి ఉద్యమాన్ని నడిపించారు ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు చివరివరకు నిలిచాడని ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా ప్రాతికేయ రంగానికి తీరని లోటు అన్నారు. కామ్రేడ్ మునీర్ జోహార్లు అనిపిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సంతాప సభకు యూనియన్ రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, డి బుచ్చమ్మ , ఎడ్ల రవికుమార్,బండ పద్మ, రాజనర్సు, ధర్మేందర్, శ్రీనివాస్ దుర్గం పోచయ్య, సమ్మక్క, సారయ్య, నారాయణ, బానయ్య , నవీన్. తదితరులు పాల్గొన్నారు.




## ఓరియంట్ గుర్తిపు ఎన్నికల్లో విక్రమ్ రావు ను గెలిపించండి

**ఎమ్మెల్యేలు వినోద్,వివేక్ , వెద్మా బొజ్జు పటేల్ పిలుపు...**

బెల్లంపల్లి, మే 30(అక్షరం న్యూస్)



త్వరలో జరగనున్న దేవాపూర్ లోని ఓరియంట్ సిమెంట్ కంపెనీ లో ముగ్గురు ఎమ్మెల్యేలు బలపయిస్తున్న విక్రమ్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి, వెదమ బొజ్జుపటేల్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చెందిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదివాసి కార్మిక సంఘం తరఫున బరిలో ముగ్గురు ఎమ్మెల్యేల ఉమ్మడి అభ్యర్థి విక్రమ్ రావు అని ప్రకటించారు. కాసిపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావు ను బలపరుస్తున్నాంఅన్నారు. ఎన్నికలలో విక్రమ్ రావు గఇన్ని బారి మెజార్టీ తో గెలిపించాలనీ కోరారు. కార్మిక సోదరులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుక వెళ్ళేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఓరియంట్ కంపెనీ కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం నుడి నిధులు తీసుకొస్తాం అని హామీ ఇచ్చారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలలోవిక్రమ్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారువిక్రం రావు ఆదివాసి యూనియన్ నుండి పోటీ చేయడం జరుగుతోందని వెల్లడించారు. దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆవరణంలో ఆదివాసులు ఎక్కువ ఉంటారుఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ కు గెలిపించాలని చేయాలని ఆదివాసి నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ.. అన్నదానం

పెద్దపల్లి టౌన్ మే 30 అక్షరం న్యూస్



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భూషణవేన సురేష్ గౌడ్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి శ్రీధర్ బాబు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు కీరోల్ పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులు రాబట్టడంలో మంత్రిగా శ్రీధర్ బాబు సక్సెస్ అయ్యారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, పాగాల శ్రీకాంత్, అమ్రేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ముత్యాల నరేష్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, మసూద్, నదీమ్, జయ ప్రకాష్, గుర్రాల రాజు, దేవనంది దేవరాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.. పాల్గొన్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మే 30 అక్షరం న్యూస్:** రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ వ్యవహారాల మంత్రిగా సివిల్ సప్లై మినిస్టర్ గా సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని అపారమైనటువంటి అనుభవం ఉన్నటువంటి వ్యక్తి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని అన్నారు 56 వ జన్మదినం పురస్కరించుకొని అనేక రంగాలలో ఈ ప్రాంతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఐటీ మంత్రిగా వివిధ దేశాలలో సాంకేతికపరమైన నైపుణ్యాన్ని మంత్రి ముఖ్యమంత్రి వెన్నుదన్నుగా ఉండి 3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు రావడంలో ప్రత్యేక భూమిక పోషించినటువంటి మహోన్నత మైనటువంటి వ్యక్తి శ్రీధర్ బాబు అని అన్నారు

రానున్న కాలంలో ఆయురారోగ్యాలతో ఉండి ఈ తెలంగాణ రాష్ట్రానికి అనేక రంగాలలో అభివృద్ధి చెందే దశలలో భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ , యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్ ,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రానవేన క్రాంతి కుమార్, సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, తాండ్ర సురేష్, గోలి సుధాకర్, మద్దుల నరేష్, మెట్టు వినయ్, లక్ష్మణ్, కొంతం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా 400 మందికి అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖమాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారంగా రామగుండం నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సుమారు 400 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు బొంతల రాజేష్ గా మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున రాజ్ ఠాకూర్ కి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్రంలో పెట్టుబడుల గురించి తప్పిస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాయకుల సమక్షంలో నిరుపేదలతో కలిసి ఇట్టి మహత్తర కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహంకాళి స్వామి గుంతల రాజేష్ పాత పెల్లి ఎల్లయ్య తిప్పారపు శ్రీనివాస్ గట్ల రమేష్ కృష్ణ ఓదెలు బాల అంకుష్ నాయకులు, తాజా మాజీ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మహిళా, మైనారిటీ, తదితర విభగాల నాయకులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుల్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రిగా శ్రీధర్ బాబు పేద ప్రజల అభివృద్ధికి, ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుదీర్ఘాయుష్యంతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వ్యవస్థాపక అధ్యక్షుడు పి.టి. స్వామి, ప్రముఖ పాత్రికేయుడు దయానంద్ గాంధీ, మాజీ కార్పొరేటర్లు నీల గణేష్, కృష్ణస్వామి, సత్యనారాయణ, వీర్లపల్లి కాంగ్రెస్ నాయకుడు సురేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నెల ఆఖరులో పూసిన మే పుష్పం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అరుదుగా కనిపించి మే నెలలో వికసించే మే పుష్పం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని మేడి తిరుపతి ఇంట్లో మాత్రం ఈ నెలాఖరులో పుష్పం వికసించింది. జీఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ నందు పనిచేయుచున్న సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి అన్నపూర్ణ కాలనీ ఇంట్లో పూసినది ఇది కేవలం సంవత్సరమునకు ఒకసారి మాత్రమే మే నెలలో పూస్తుంది. పూసిన తర్వాత సుమారు ఒక 20 రోజుల వరకు వాడిపోకుండా ఉంటుంది ఇది ఒక బంతి లాగ గుండ్రంగా పుప్పొడి రేణువులతో చాలా ఆకర్షనీయంగా ఉంటుందిదీనిని చూడటానికి చుట్టు ప్రక్కల వారు పెద్ద ఎత్తున తిరుపతి ఇంటికి వస్తున్నారు.

## విధులు సక్రమంగా నిర్వహించండి -ఆర్జీ-3, ఎపిఎ జియం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్:** ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.2024 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరంలో ఏప్రిల్ నెల వరకు కనీసం 50 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎన్ సిఓఎ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ -3, ఎపిఎ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 282 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 164 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్య సమస్య లు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జియం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, మేనేజర్ జనార్ధన్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ మతీన్ హుస్సేన్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, పిట్ సెక్రటరీలు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవం ని పురస్కరించుకొని స్థానిక ప్రధాన చౌరస్తాలో గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు అంతా కలిసి జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం ముఖ్యఅతిథి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహాకాళి స్వామి పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు తన తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని విధాల కృషి చేస్తూ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులకు విద్యార్థులకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రితో మమేకమై అనేక పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు మంత్రి నియోజక వర్గం తో పాటు ఈ జిల్లాను రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి మాదర బోయిన రవికుమార్ దిటి బాలరాజు కొలిపాక సుజాత మల్లయ్య ప్రకాష్ బొమ్మక రాజేష్ గట్ల రమేష్ ముస్తఫా నాయిని ఓదెలు కొప్పుల శంకర్ ఎండి యాకూబ్ దూళికట్ట సతీష్ దాసరి సాంబమూర్తి శ్రీనివాస్ రెడ్డి సింహాచలం గడ్డం శేఖర్ ఫజల్ దొంత శ్రీనివాస్ బాల రాజ్ కుమార్ కొమ్ము వేణు దాసరి విజయ్ గౌతమ్ సతీష్ గడ్డం శీను ఘనముక్కుల తిరుపతి మోయిద్ సన్నీ బాబుమియా దశరథం కుంట సది తిరుపతి రాజిరెడ్డి ఇండ్ల ఓదెలు కనుకుంట్ల అశోక్ ప్రవీణ్ ఆడెపు రవి డేవిడ్ తో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులంతా జూన్ 6 నుంచి బడిబాటలో పాల్గొనండి.. ఎంఈఓ చంద్రయ్య



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాఠశాలల ప్రారంభము రోజు ప్రభుత్వము కల్పించిన అన్ని వసతులు విద్యార్థులకు అందిచవలసి ఉన్నందున శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ మండల విద్యావనరుల కేంద్రములో ఇవ్వడం జరుగుతుందని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అందరు కేటాయించిన తేది ప్రకారం వచ్చి పుస్తకాలు తీసుకొని జూన్ 12 వ, తారీకు రోజున విద్యార్థులకు అందించగలరు.జూన్ 6 వ తేది నుండి జరిగే లిబడి బాటలి లో ఉపాధ్యాయులు అందరు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియచేస్తూ ఎన్రోల్మెంట్ పెరుగుటకు ప్రయత్నం చేయగలరు.చదువు మధ్యలో ఆపివేసిన లేదా 10వ తరగతి ఫెయిల్ అయి ఖాళీగా ఉన్న విద్యార్థులను లిబడి బాటలి లో గుర్తించి వారిని ఓపెన్ టెన్త్ లేదా ఇంటర్ లో జాయిన్ అగునట్టు ప్రోత్సహించుట ద్వారా విద్యావంతులను చేయుటకు సహకరించ గలరు. ప్రధానోపాధ్యాయులు అందరు బడి ప్రారంభం రోజు వరకు పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు రెడీ చేసి విద్యార్థులకు అందుబాటులో ఉండునట్టు చూడగలరు మరియు ప్రభుత్వము పాఠశాలల్లో కల్పిస్తున్న అన్ని రకాల విద్యా సౌకర్యాలను పేరెంట్స్ కు తెలియ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగునట్టు చూడగలరు.




## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్ :**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు రామగుండం-3 జిఎం కార్యాలయ ఆవరణలో ( ఐ ఎన్ టి యు సి) బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం శ్రీను మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు5000/- రూపాయల బోనస్ ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్, జిఎం కమిటీ మెంబర్ టీ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్స్, జ్యోతి, లావణ్య,వేద,మమత, పోచయ్య మరియు వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# సైబర్ కేటుగాళ్లపై ఉమ్మడి యుద్ధం

సైబర్ నేరాల కట్టడికి టెలికం కంపెనీ లు ముందుకొస్తున్నాయి. తమ నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మోసాలు, కుంభకోణాలను కట్టడి చేసేందుకు రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాతో కలిసి పని చేసేందుకు ఎయిర్‌టెల్ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఈ రెండు కంపెనీలకు ఒక ప్రతిపాదన చేసినట్టు టెలికం శాఖ (డాట్), ట్రాయ్‌కు తెలిపింది. సైబర్ కేటుగాళ్ల చేతుల్లో మోసపోతున్న వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇందుకోసం అందరం కలిసి పని చేద్దామని రెండు కంపెనీలకు విడి విడిగా లేఖలు రాసింది. గత ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే సైబర్ కేటుగాళ్లు వివిధ రకాల మోసాలతో అమాయక వినియోగదారుల నుంచి రూ.11,000 కోట్లకుపైగా కొల్లగొట్టడంతో దేశవ్యాప్తంగా పోలీసుల వద్ద 17 లక్షలకుపైగా కేసులు నమోదైన విసయాన్ని ఎయిర్‌టెల్ ఆ లేఖలో గుర్తు చేసింది.తెలివి మీరిన మోసగాళ్లు.. డిజిటల్ పేమెంట్స్ పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. టెక్నాలజీ కూడా ఇందుకు కలిసి వస్తోంది. టెలికం ఖాతాదారుల ఇమెయిల్స్, మొబైల్ నంబర్లు సేకరించి ఫిషింగ్, స్పామ్‌ల ద్వారా వారి బ్యాంకు ఖాతాలు కొల్లగొడుతున్నారు. ఇంకొందరు నకిలీ లోన్ ఆఫ ర్లు, మోసపూరిత పేమెంట్స్ పేరుతో టోపీ పెడుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) కూడా వీరికి తోడవడంతో అచ్చం ఖాతాదారుల వాయిసను అనుకరిస్తూ బంధుమిత్రులతో మాట్లాడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో ఎయిర్‌టెల్ ఇటీవల తన ఫ్రాడ్ డిటెక్షన్ సొల్యూషన్స్‌ను పటిష్టం చేసింది. ఓటీటీ యాప్స్, వాట్సప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా వచ్చే అనేక నకిలీ వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది.

అయితే సైబర్ నేరగాళ్లు రోజు రోజుకీ అధునాతన టెక్నాలజీతో రెచ్చిపోతున్నందున టెల్కోలన్నీ కలిసికట్టుగా వారి ఆటకట్టించడం మేలని ఎయిర్‌టెల్ తన లేఖలో పేర్కొంది.

# భారత్ కంటే వెనకబడ్డ జపాన్.. అసలు ఆ దేశంలో ఏం జరుగుతోందో తెలిస్తే..



భారత్ జపాన్‌ను అధిగమించింది. నామినల్ జీడీపీ పరంగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా అవతరించింది. ఇది భారతీయులందరూ సంతోషించదగ్గ విషయం. అయితే, ఈ అంశానికి మరో కోణం కూడా ఉందని వెల్త్ అడ్వైజర్ హర్షల్ భట్టే లింక్డ్‌ఇన్‌లో రాసుకొచ్చారు. వ్యవస్థాగత లోపాలు జపాన్ వెనుకబాటుకు ప్రధాన కారణమని అన్నారు.2010లో జపాన్ ఆర్థిక వ్యవస్థ విలువ 6 ట్రిలియన్ డాలర్లుగా ఉండేది. కానీ నేడు అది కేవలం 4.2 ట్రిలియన్ డాలర్లకు కుంచించుకుపోయింది. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో రెండింతలై 4 ట్రిలియన్ మార్కు దాటింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించింది.అంతర్జాతీయ ద్రవ్య నిధి లెక్కల ప్రకారం, ఈ ఏడాది భారత వృద్ధి రేటు 6.2 శాతం నుంచి 6.5 శాతం వరకూ ఉండే అవకాశం ఉంది. వినియోగంలో వృద్ధి, మౌలిక వసతులపై పెట్టుబడులు పెరగడం వంటివి ఆర్థికాభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. అంతర్జాతీయ పెట్టుబడుల రాక పెరుగుతుండటంతో పాటు తలసరి ఆదాయం కూడా గత పదేళ్లల్లో రెట్టింపైంది.అయితే, భారత్ పూర్తిస్థాయిలో తన సామర్థ్యాలను వినియోగించుకోవట్లేదని భట్టే అభిప్రాయపడ్డారు. గతంలో జపాన్, చైనా వలెనే వరుసగా భారత్ కొన్ని సంవత్సరాల పాటు 8 శాతానికి పైగా వార్షిక వృద్ధి రేటు సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్‌లో ప్రస్తుతం మౌలిక వసతులపై పెట్టుబడి 24 శాతంగా ఉందని, ఇది 32 శాతానికి పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.గొప్ప వృద్ధి రేటు సాధించాలంటే మౌలిక వసతులపై పెట్టుబడులు భారీగా పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అప్పుడే, దేశ ప్రజలను పేదరికం నుంచే బయటపడేయడం సాధ్యమవుతుందని అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇక జపాన్ వెనకబడటానికి ప్రధాన కారణం వృద్ధుల జనాభా పెరగడమేనని భట్టే తెలిపారు. జపాన్ జనాభాలో 65 ఏళ్లకు పైబడిన వారి వాటా 30 శాతం. దీంతో, అక్కడ కార్మికుల కొరత ఎక్కువైంది. వినియోగం, ఉత్పాదకత తగ్గాయి. వృద్ధులకు పెన్షన్లు, వైద్య ఖర్చులు భారంగా మారాయి. అంతిమంగా ఈ వ్యవస్థాగత లోపాలు జపాన్‌కు గుదిబండగా మారాయి. భారత్ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ దేశ ప్రజల సగటు వయసు 29.5 సంవత్సరాలు. దీంతో, యువత భారత ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే , యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో దేశానికి ఉపయోగపడాలంటే విద్య, ఉద్యోగాల కల్పన, కొత్త నైపుణ్యాల్లో శిక్షణ అవసరమని భట్టే అభిప్రాయపడ్డారు. ఇవి లేని పక్షంలో యువ శక్తి నిరుపయోగంగా మారుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కొంత అభివృద్ధి జరుగుతున్నా చేయాల్సింది ఇంకెంతో ఉందని భట్టే ముగించారు.

# బిజినెస్



## లాభాలతో ప్రారంభం.. 450 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్




యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది.యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది. ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సోమవారం దేశీయ సూచీలు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లతో పాటు సెన్సెక్స్, నిఫ్టీ కూడా లాభాలతో ముగిశాయి. (%దీబంఱఅవం చీవషం). గత శుక్రవారం ముగింపు (81, 721)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా లాభపడి 82, 492 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు 455 పాయింట్ల లాభంతో 82, 176 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 148 పాయింట్ల లాభంతో 25, 001 వద్ద రోజును ముగించింది. 25 వేల మార్క్‌కు పైన ముగిసింది. సెన్సెక్స్‌లో హడ్కో, దివీస్ ల్యాబ్స్, సోలార్ ఇండస్ట్రీస్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఎటర్నల్, దాల్మియా భారత్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 173 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.08గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..



టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్‌లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కళ్ల ఆరోగ్యానికి..రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే బీటా కెరోటీన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. లుటీన్ అనే మరో యాంటీ ఆక్సిడెంట్ కూడా ఈ కాయల్లో అధికంగానే ఉంటుంది. విటమిన్ ఎ, లుటీన్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. రామ ములక్కాయల్లో ఉండే నారింజైన్, నారింజెనిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. ఇవి కళ్ల వాపులను తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి..రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్‌ను అధిక మొత్తంలో పొందాలంటే ఈ కాయలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. పచ్చి వాటికన్నా ఉడకబెట్టిన కాయల్లోనే మనకు లైకోపీన్ అధిక మొత్తంలో లభిస్తుంది. లైకోపీన్ వల్ల గుండె కండరాల వాపులు రాకుండా అడ్డుకోవచ్చు. రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ కాయల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రామ ములక్కాయల్లో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు సులభంగా తగ్గుతారు.

ఎముకల ఆరోగ్యానికి.. రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లైకోపీన్ వల్ల మహిళల్లో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే క్యాల్షియం, విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చర్మం లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు ఈ కాయలను మెత్తని పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఫేస్ ప్యాక్ చేసుకుంటే అందులో కాస్త తేనె కలపాలి. అదే జుట్టుకు వాడితే ఆ పేస్ట్‌లో కాస్త పెరుగు కలిపి వాడాలి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు, జుట్టు రాలడం తగ్గుతాయి. ఇలా రామ ములక్కాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజుకు ఒక యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందే..



రోజూ ఒక యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. అయితే ఈ నానుడి పూర్వకాలం నుంచి ఉన్నదే. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఏమీ లేనప్పటికీ మనకు ప్రకృతిలో అందుబాటులో ఉన్న అత్యంత పోషక విలువలు కలిగిన పండ్లలో యాపిల్ ఒకటి. ఇందులో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. అందుకనే ఈ పండును రోజూ తినాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రోజుకో యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందేనని సోషకాహార నిపుణులు చెబుతున్నారు. అది ఎందుకనే విషయంపై కూడా వారు సమాధానాలు చెబుతున్నారు. అవేమిటంటే..జీర్ణ సమస్యలకు.. నేటి తరుణంలో చాలా మంది మలబద్దకం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఈ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. మలబద్దకం సమస్య నుంచి ఎలా బయట పడాలా అని ఆలోచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది అవయవాల ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. మలబద్దకాన్ని నివారించకపోతే దీర్ఘకాలంలో ఇది పైల్స్‌గా మారుతుంది. అప్పుడు సమస్య మరింత ఎక్కువవుతుంది. అయితే ఈ సమస్యకు పూర్తిగా చెక్ పెట్టేందుకు యాపిల్ పండు పనిచేస్తుంది. దీన్ని రోజూ తింటే మలబద్దకం తగ్గడమే కాదు, జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ సమస్య బాధించదు. అజీర్తి తగ్గుతుంది. చాలా మంది ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు కనుక వీటికి మెడిసిన్లను వాడే బదులు రోజుకు ఒక యాపిల్ పండును తింటే ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుకనే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వారు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి.. ఇక జీర్ణ వ్యవస్థల తరువాత అసలు సమస్య గుండెకు సంబంధించింది. ప్రస్తుతం చాలా మంది గుండె పోటు బారిన పడుతున్నారు. గతంలో పెద్దలకు మాత్రమే ఇది వచ్చేది. కానీ ఇప్పుడు చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటుతో మరణిస్తున్నారు. అయితే ఇలా కాకుండా ఉండాలంటే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్‌ను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ అదుపులోకి వస్తుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే గుండె ఆరోగ్యంగా ఉండాంటే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వారు సూచిస్తున్నారు.అధిక బరువుకు.. ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. బరువు తగ్గడం అన్నది చాలా కష్టంగా మారుతోంది. అయితే రోజుకో యాపిల్‌ను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోజుకో యాపిల్‌ను తింటే టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుందని, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేస్తాయని, మెదడు ఆరోగ్యంగా ఉంటుందని అంటున్నారు. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా యాపిల్ పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఎముకలు దృఢంగా మారుతాయి. ఇలా ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వైద్యులు సూచిస్తున్నారు.

# నూతన తాసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఓదెల పెద్దపల్లి మే 30 (అక్షరం న్యూస్) ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో ధీరజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపెద్ద మార్కెట్ మాజీ ఛైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బైరి రవి , ఢిల్లీ శంకర్ , దొడ్డ శంకర్ , వెంకట్ రెడ్డి , భగవాన్ రెడ్డి , రాజీ రెడ్డి , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 30 అక్షరం న్యూస్: మండలంలోని గంగారం గ్రామంలో ఇటుక బట్టి క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది వివరాల్లోకెళ్తే కూనారం గ్రామానికి చెందిన అక్బర్ అను వ్యక్తి బైక్ పై వెళుతుండగా ట్రాలీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య కలదు ఇతని తండ్రి అన్వర్ తల్లి రేష్మ బేగం వీరికి ఇద్దరు కుమారులు మృతి చెందిన చిన్న కుమారుడు అక్బర్ మండల పరిషత్ ఆఫీసుకు సంబంధించిన దుకాణ సందయాలలో బైక్ రిపేర్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. శ్రీరాంపూర్ నుండి కునారం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు..

**హాజరైన ఉద్యమ నాయకులు కె.వి.కృష్ణారావు, నాసరయ్య..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ తొలి ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన నారపోగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సాను భూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజ క వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ, వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్, శ్రావణ్, తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్, ఉద్యమకారులు రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రెండు గ్రామాల ఉపాధి కూలీల మధ్య హద్దుల వివాదం







ఓదెల/ పెద్దపల్లి మే 30(అక్షరం న్యూస్)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల మధ్య రెండు గ్రామాల సరిహద్దు వివాదం నెలకొంది ఒకరికొకరు పరస్పరం దూషించుకుంటూ దాడికి దిగే ప్రయత్నం చేశారు అది గమనించిన అధికారులు వెంటనే రంగంలోకి దిగి రెండు గ్రామాల ఉపాధి హామీ కూలీలకు సర్దు చెప్పారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని భీమరపల్లి మరియు జీలకుంట గ్రామాల ఉపాధి హామీ కూలీల మధ్య రెండు గ్రామాల సరిహద్దు వివాదం చదివేగింది సంబంధిత డి 86 కాలువ వెంట ఉపాధి హామీ పనులు చేసేందుకు రెండు గ్రామాల ఉపాధి కూలీలు చేరుకోవడంతో ఇది మా ఊరి సరిహద్దు అని జీలకుంట ఉపాధి హామీలు వాదించారు దానికి భీమర పల్లె ఉపాధి కూలీలు మాది అంటే మాది అని పరస్పర దాడులకు దిగే ప్రయత్నం చేశారని అది గమనించిన అధికారులు వెంటనే ఆడికి చేరుకొని ఇద్దరిని సముదాయించి వెళ్లారని అనంతరం భీమరపల్లి ఉపాధి హామీ కూలీలు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందుట ధర్నాకు దిగారు ఈ సందర్భంగా ఎంపీడీవో జీ తిరుపతి ఏపీవో మరియు టిఏ జనార్ధన్ ఈసీ శ్వేత మరియు ఇతర అధికారులు కలిసి ఉపాధి హామీ కూలీలకు శాంతపరిచి ఆ వివాదం పరిష్కరించేందుకు స్థానిక తాసిల్దార్ కు దరఖాస్తు ఇచ్చారని రెండు గ్రామాల సరిహద్దులు నిర్ణయించేది రెవెన్యూ అధికారులు కాబట్టి వారు నిర్ణయించేదాకా ఎవరు అక్కడ ఉపాధి హామీ పనులు చేయకూడదని చెప్పి పంపించడంతో వివాదం చదమయింది.

# రైతుల నుంచి విత్తన మొక్కజొన్న కొనుగోలు చేసిన కావేరి విత్తన కంపెనీ యాజమాన్యం, ఏజెంట్ డబ్బులు చెల్లించాలి ..

- విత్తన కంపెనీలు అరాచకాలు పై ఉద్యమం..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30/ వైరా (అక్షరంన్యూస్)

వైరా:- కావేరి విత్తన కంపెనీ యాజమాన్యం, ఆర్గనైజేర్లు, ఏజెంట్ మాటలు నమ్మి రైతులు

రబీ సీజన్లో విత్తన మొక్కజొన్న సాగు చేసి నాలుగు నెలల కష్టపడి పంట పండించి కంపెనీ కి అప్పజెప్పి రెండు నెలలు దాటినా కంపెనీ యాజమాన్యం ఏజెంట్ కుమ్మకు అయి రైతులకు డబ్బులు చెల్లించకుండా బోర్డు తిప్పి వేసే ప్రయత్నం చేయడం పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వైరా లో కామేపల్లి , జూలూరుపాడు, కొణిజర్ల, వైరా మండలం లో కావేరి విత్తన మొక్కజొన్న సాగు చేసిన బాధిత రైతులు సమావేశం లో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ విత్తన కంపెనీ రైతులు బ్యాంకు ఖాతా లకు నేరుగా డబ్బులు జమ చేయకుండా కంపెనీ ఏజెంట్ బ్యాంకు ఖాతా కు జమ చేయడం తో రైతులకు ఏజెంట్ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతూ రైతులను ఇబ్బందులు కి గురిచేస్తున్నారు అని ఈ లాంటి కంపెనీలు, ఏజెంట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తన కంపెనీలు రైతులకు అధిక దిగుబడి, అధిక ధరలు ఆశ చూపి రైతులను నిలువునా ముంచుతున్న నేపథ్యంలో రైతులకు నష్టం జరగకుండా విత్తన కంపెనీలు, సాగు పై తెలంగాణ రాష్ట్రం లో నూతన విధానం, చట్టం రూపొందించాలని కోరారు, కావేరి కంపెనీ, యాజమాన్యం, ఏజెంట్ రైతులకు చెల్లించాల్సి డబ్బులు అలస్యం చేస్తే దశల వారీగా రైతు ఉద్యమాలు చేస్తామన్నారు, కంపెనీలు అరాచకాలు పై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు, ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం ఏజెంట్ డబ్బులు చెల్లించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బాధిత రైతులు నునావత్ సూర్య,తేజవత్, సురేష్, నరేష్ దొంగల నాగరాజు ఇనుకొండ భాస్కర్, అంగోతు చిన్న జక్కంపూడి శ్రీను, జర్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రంపై పోలీసు, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా దాడులు...





- మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టివేత..
- తొమ్మిది మంది అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు... కొనసాగుతున్న విచారణ..
- నకిలీ విత్తనాల కట్టడికి టాస్క్ ఫోర్స్ బృందాలు..
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

కుటీర పరిశ్రమలాగా నకిలీ ప్రత్తి విత్తనములు తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని, తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముఖ్యంగా .రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని, తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు.కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.

### కేసు వివరాలు...

తేదీ 28.05.2025 న ఉదయం ఏన్కూర్ పోలీస్ మరియు వ్యవసాయ అధికారుల ఉమ్మడి తనిఖీలలో భాగంగా ఏనుకూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వయసు 49 సంవత్సరాలు అనే వ్యక్తి కొద్దిమంది రైతులకు అనుమతిలేని పత్తి విత్తనాలను అమ్ముతున్నాడని సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా అతని వద్ద 450 గ్రాములు బరువు గల అడ్వాన్స్ 555 పేర్లతో ఉమ్మడి పత్తి విత్తనాల ప్యాకెట్లు దొరకగా సీజ్ చేయడం జరిగింది. ఎస్సై కల్లూరు ని శ్రీమతి డి హరిత కల్లూరు తో ఒక టీం ఏర్పాటు చేసి తదుపరి విచారణ చేయగా ఇట్టి పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం మండలానికి చెందిన చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన అనే వ్యక్తి వద్ద నుండి కిలో 450 గ్రాముల ప్యాకెట్లను 400 రూపాయలకు కొనుక్కొచ్చి ఇక్కడ 1,200 రూపాయలకు అమ్ముతున్నాడని విచారణలో వెలుగులోనికి వచ్చింది. ఇట్టి విషయం పైన గౌరవ సిపి ఖమ్మం ఆదేశం ప్రకారం శ్రీమతి డి హరిత ఎస్సై కల్లూరు ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి మైలవరం మండలం చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన సన్నాఫ్ ఎల్లయ్య ఆర్.ఓ చంద్రు గూడెం ఇంటి వద్ద ఒక కుటీర పరిశ్రమలాగా నకిలీ పత్తి విత్తనాలు తయారు చేస్తున్నట్టుగా గుర్తించడం జరిగింది. అతను కర్ణాటక నుండి ప్రతి విత్తనాలు మరియు వాటిని ట్యాగ్ చేయడానికి ప్రింటెడ్ అడ్వాన్స్ త్రిబుల్ ఫై నెంబర్ గల కవర్తో ఉన్న ప్యాకెట్స్ తో తీసుకొచ్చి తన ఇట్టిపతి విత్తనాలను రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి ఇట్టిపత్తి విత్తనాలను ప్యాకెట్లలో నింపి సీల్ చేసి గాజుల నరసింహారావు మరి కొంతమంది ఏజెంట్లు ద్వారా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అలాగే కలుపమందు వలన ఇబ్బంది ఉండదని నమ్మించి ఒక్కొక్క ప్యాకెట్ 1,200 రూపాయలకు రైతులకు అమ్ముతున్నాడని తెలిసింది. అతని ఇంటి వద్ద నుండి ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపి పెట్టి ప్యాక్ చేయన్ని పత్తి విత్తనాలు, 450గ్రాములు బరువు కలిగి అరుణోదయ లేబల్ తో ఉన్న (272) పత్తి విత్తన ప్యాకెట్లను అలాగే ప్యాకెట్ సీల్ చేయడానికి వాడే (2) మిషన్లు, ఒక వేయింగ్ మిషన్, ప్రత్తి విత్తనములు పక్క చేయుటకు అరుణోదయ లేబల్ తో ఉన్న సుమారు (400) ఖాళీ పాక్కెట్లు మరియు రెండు లీటర్ల రైజోబెన్ మిశ్రమమును సీజ్ చేయడం జరిగింది.

మరో కేసులో తేదీ 27.05.2025 రోజు ఉదయం ఏన్కూరు పోలీస్ మరియు మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా రేపల్లెవాడ గ్రామ శివారున నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు వెనిగండ్ల శ్రీహర్రావు అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించగా అక్కడ (210) ఒక కేజీ ప్యాకెట్లలో ఉన్న నకిలీ పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగినది. తదుపరి వెనిగండ్ల శ్రీధర్ రావు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన ఇమ్మినేని కిషోర్ %=/శీ వఅనిశీశీతీ% ఇంటి వద్ద తనిఖీ చేయగా సుమారు 120 కిలోల పత్తి విత్తనాలు లభించినాయి. అలాగే పత్తి విత్తనాలు తయారు చేయడానికి ఉపయోగిస్తున్న రైజోబిన్ కెమికల్ మరియు వేయింగ్ మిషన్ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వెనిగండ్ల శ్రీహర్రావు గత కొంతకాలంగా బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువైన లక్ష్మీనారాయణ ద్వారా కిలో 800/- రూపాయాలకి నకిలీ మరియు ఎటువంటి అనుమతి లేని విత్తనాలు తెప్పిస్తూ ఏనుకూరు మండల రైతులకు అధిక దిగుబడి వస్తున్న వంగడాలని నమ్మించి కిలో రూ 2,600/- రూపాయలకు అమ్ముచు లాభాలు గడిస్తున్నాడని విచారణలో తెలిసినది.అదేవిధంగా ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో ఎస్సై ఏన్కూరు గారికి వచ్చిన సమాచారం మేరకు ఏన్కూరు గ్రామంలో పోలేటి కోటేశ్వరరావు గారి ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద నకిలీ ప్రతి విత్తనాల ప్యాకెట్ (20) ప్యాకెట్లు లభ్యమైనది. అతనిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి జిల్లా నుండి తీసుకొచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రత్తి విత్తనాలను అమ్ముతున్నాడని తెలిసింది.

నిందుతులు

1:- వెనిగండ్ల శ్రీహరి రావు తండ్రి: సంజీవరావు, 60 సం, కమ్మ, వ్యాపారం %=/శీ% హిమం నగర్ .

2: ఉమ్మనేని నరేష్, వయస్సు 39 సం , %=/శీ% ఏనుకూరు .

3: అన్నెం లక్ష్మీనారాయణ 60 సం, %=/శీ% భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం

4:-గూగులోతు గోపి 40 సం, %=/శీ% హిమం నగర్

%ూ%-5:- వరదబోయిన రమేష్, 40 %ఎమ్మతీం, =/శీ% రేపల్లెవాడ

%ూ%6: తాంబళ్ళ నవీన్ %=/శీ% రేపల్లెవాడ

%ూ%7: దొంతబోయిన రమేష్ %=/శీ% రేపల్లెవాడ

1) (330) ూాజఖజుూ ాఖీ 1 ఖ+ జుూచీ ాజుజుణూ

2) 2 ాఈవతీం శీట =ఱఓశీఎఱఅ ఎష్ట్రవఎఱఝశ్రీ

3) ఔవఱస్త్రష్ట్రఱఅస్త్ర ఝఎష్ట్రఱఅవ

+ూచీ+-2

ూ%1: గాజుల నరసింహారావు 49 సం %=/శీ% ఏనుకూరు

%ూ%2:చర్లపల్లి శాలివాహన 45 సం, %=/శీ% చంద్ర గూడెం, మైలవరం మండలం

1) (1) ుఖ×చీూూ ాఖీ ూూాజు జుూచీ ాజుజుణూ

2) 270 జుఝఎనెవ్ం శీట (450 +తీఝఎం) ఎశీశీఅ ంవవస శ్రీఝఎవశ్రీ షఈష్ట్రూతీబఅశీఝఝ ఉూసఝఅఎవ 555.

3) 1 ాఈవతీ శీట =ఱఓశీఎఱఅ ఎష్ట్రవఎఱఝశ్రీ

4) (2) ఔవఱస్త్రష్ట్రఱఅస్త్ర ఝఎష్ట్రఱఅవం

5) (2) వశ్రీవష్తీఱఎ ంఝశ్రీఱఅస్త్ర ఝఎష్ట్రఱఅవం

6) (400) జుఎజూఎ జుఝఎనెవ్ం శ్రీఝఎవశ్రీ షఈష్ట్ర ూతీబఅశీఝఝ ఉూసఝఅఎవ 555.

+ూచీ+-3

%1) పోలేటి కోటేశ్వరరావు 36 సం, %=/శీ% ఏనుకూరు గ్రామము

2) వెనిగండ్ల రవి, 45 సం, %=/శీ% ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా.

20) ూాజఖజుూ ాఖీ (450 +తీఝఎ) ూూూాఎ× జుూచీ ాజుజుణూ

%మీడియా సమావేశం లో కల్లూరు ఏసీపీ రఘు, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం, ఎస్సై రఫీ, ఎస్సై హరిత పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఉద్యమిద్దాం.






- జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు
- రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీల వాగ్దానం అమలు చేయాలి..
- రైతు కూలీలకు 12 వేల రూపాయలు మంజూరు చేయాలి. .
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.నున్న నాగేశ్వరరావు
- శామిక కూలి మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటు ఇవ్వాలి..
- మహిళా సంఘం రాష్ట్ర నాయకులు సరళ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

ఉపాధి ఆమె పనులు సంవత్సరానికి 200 రోజులు కల్పించాలి రోజు కూలి 600 ఇవ్వాలి. బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలో వచ్చిన నాటి నుండి వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి కేటాయించవలసిన నిధులను కేటాయించకుండా తగ్గిస్తూ 2025 సంవత్సరానికి గాను కేవలం 69 వేల కోట్లు కేటాయించటం వలన పది దినాలు తగ్గిపోయి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు ఉపాధి హామీ పనుల పరిరక్షణకై చట్టంలో సమగ్రంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ముట్టడి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో పొన్న వెంకటేశ్వరరావు నున్న నాగేశ్వరరావు బుగవీటి సరళ బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతు కూలీలకు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ వ్యవసాయ కూలీలకు సమగ్ర అభివృద్ధికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్ల రూపాయల కేటాయించాలని సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు కూలి ఆరు రోజులు ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్తూ ప్రైవేటుగాన చేస్తున్నారని కీలక రంగ పరిశ్రమలను ప్రైవేటు యాజమాన్యానికి అప్పజెప్తూ లక్షల కోట్ల రూపాయలు కారు చౌకగా ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తున్నారని ప్రభుత్వానికి కట్టవలసిన కార్పోరేట్ సంస్థల బకాయిలను 16 లక్షల కోట్లు రద్దు చేయటం ప్రధాని మోడీ తప్పుడు విధానం అని అన్నారు దేశంలో నిరుద్యోగం దరిద్రం పేదరికం పెరుగుతున్న సమయంలో దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించవలసిన ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్ నుండి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సింది పోయి వాటిని కుదిస్తూ రావటం విచారకరమని అన్నారు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన ఆరు గ్యారెంటీ వాగ్దానాలు అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రతి రైతు కూలీకి ఏ షరతు లేకుండా సంవత్సరానికి 12,000 రూపాయలు అందిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 ఇస్తానని చేసిన వాగ్దానం అమలు చేయాలని ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని స్థలం లేని ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు సభ అనంతరం వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఖమ్మం కలెక్టర్ ముజముల్ ఖాన్ కు వేసా కూలీల డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయడానికి కృషి చేస్తానని ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని మిగతా పై సమస్యలను ప్రభుత్వ దృష్టికి పంపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు తాళ్లపల్లి కృష్ణ వత్సవాయి జానకి రాములు కొండెబోయిన నాగేశ్వరరావు పొన్నగంటి సంగయ్య కె.వి.రెడ్డి ప్రతాపనేని వెంకటేశ్వరరావు జాజిరి శ్రీనివాసరావు తన్నీరు కృష్ణార్జునరావు నాంద్ర ప్రసాద్ బంధం రాజ్యం వడ్లమూడి నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి. రాజు. గొడవర్తి నాగేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఐద్వా జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ సిఐటియు జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి భూక్య శ్రీనివాసరావు దొంగల తిరుపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల భద్రయ్య తాలూరి వెంకటేశ్వరరావు అంగిరేకుల నరసయ్య పడిగల నాగేశ్వరరావు షేక్ ఇమామ్ తిరపయ్య బంధం శ్రీనివాసరావు బాదావత్ శీను కారేపల్లి రవి ఇటుకల లెనిన్ గుమ్మా నరసింహారావు తల్లాడ నాగేశ్వరరావు గాయం తిరుపతిరావు మహిళ కూలి నాయకులు మంగమ్మ .అరుణ సక్కుబాయి అమరావతి. మచ్చ మనీ.

వృత్తి సంఘాల నాయకులు బోడబట్ల సుదర్శన్ బట్టు పురుషోత్తం గాలి అంజయ్య కర్ణాకర్ సత్తెనపల్లి శ్రీను పగడాల నాగేశ్వరరావు బాణాల శ్రీను కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి బత్తుల సోమయ్య..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం మే 30 తారీఖు నాడు ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అద్విరంలో 150 మంది ఉద్యమకారులు మెమోరాండం ఇవ్వడం జరిగింద. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ, పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మెమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని, కే.సి.ఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్లుకోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు.

మీరూ ఆ బాటలోనే నడవద్దని, తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ , ఎస్ కే ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు అంబల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్, తేలూరి వెంకటేశ్వర్లు, తునుగుపాటి చారి, ఎస్కే అఫ్జల్, జూని అశోక్ సింగ్, ఉల్లోజు వెంకన్న, ఉల్లంగి పద్మ, కుక్క సత్యం, బొల్లి కొండ పాపయ్య, ఒత్య రాజేష్ నాయక్, బోయినపల్లి రామాంజనేయులు, కుర్రి ముత్తయ్య ,వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, ఎల్లు రామస్వామి, జంపని అంజయ్య, కాలింగ్ గురవయ్య, కల్వకుంట్ల లత, తుడుం వీరబాబు, కూరపాటి కృష్ణమూర్తి, తాప్సీ లింగయ్య, గార్ల శేఖర్, గజ్జల ఎల్లయ్య, బండి వెంకన్న, చెరుకూరి శ్రీలక్ష్మి, పెద్దపాక విజయ్, పుల్లూరి చంద్రకళ, జొన్నాడ సింధు, బత్తుల సుమతి, గుడ్ల సావిత్రి, సీతారత్నం ,అరుణ, తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి..

- నకిలీ విత్తనాలు విక్రయించే విత్తన
- సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30/ వైరా (అక్షరంన్యూస్)

నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రభుత్వాన్ని కోరారు.

స్థానిక వైరా శుక్రవారం నాడు మండల ముఖ్య నాయకుల సమావేశం రేమల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎర్రబాబు పాల్గొని మాట్లాడుతూ. వ్యవసాయం పనులుఈ సంవత్సరం తొలకరి వర్షాలు రుతుపవనాలు ముందుగా వస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ సీజన్ ను ముందుగా ప్రారంభించి ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేయుటకు సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు.నకిలీ విత్తనాల విక్రయదారులు అక్రమార్కులు అదునుగా తీసుకొని వివిధ రకాల కొత్త కంపెనీల పేర్లతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో ఆశతో ఎక్కువ దిగుబడి వస్తాయని చెప్పి మోసగాళ్లు చెప్పే మాటలు విని నకిలీ విత్తనాలు కొని తీవ్రంగా ప్రతి సంవత్సరం నష్టపోతున్నారన్నారు. ముందస్తుగా నకిలీ విత్తనాల పేర్లతోటి మార్కెట్లో బహిరంగ నకిలీ విత్తనాలు అమ్ముతున్న విక్రయదారులను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు. నకిలీ విత్తనాల అమ్మకం దారులపై గతంలో అరకొర కేసులు పెట్టి చేతులు దులిపేసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.నకిలీ విత్తనాల విక్రయదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకి నిరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ విస్తృతంగా మార్కెట్లో దొరికేటటువంటి నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యర్రాబాబు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గారపాటి అశోక్ ఆదూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి మే 30(అక్షరం న్యూస్)**

జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటి%డ%ఈసీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి , మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయుఆరోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు మరియు మన ప్రియతమ నాయకులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు ,ఎంపీ వంశీ ల నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చందాలని కోరుకున్నారు కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్గా ఉండి ఉద్యమకారుల అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చడంలో శ్రీధర్ బాబు పాత్ర కీలక అని అన్నారు

జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ



ఉద్యమకారులు అందర్నీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు పలకల కరుణాకర్ రెడ్డి , చింతకుంట వెంకటరెడ్డి , అనుకూరి పురుషోత్తం రెడ్డి , పెద్దిరెడ్డి రాజిరెడ్డి , పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి , మొగిలి పోచమల్లు , కొమురయ్య , లింగమూర్తి , సదయ్య , రాజయ్య , మద్దూర్ రాజయ్య , మద్దూర్ కొమురయ్య , మొగిలి సంపతి , అనీలు , పిల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

## బర్రె శాంతి కుమారి కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 30/వైరా ( అక్షరంన్యూస్)

పెనుబల్లిలి: లంకపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బర్రె జీవరత్నం భార్య బర్రె శాంత కుమారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# భీమాల సుగుణమ్మ ని పరామర్శించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: లంకపల్లి గ్రామం లో భీమాల పరిశుద్ధ రావు తల్లి భీమాల సుగుణమ్మ ని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# వెంపాటి శివ, సతీష్ ఇంటి వద్ద తేనీటి విందులో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: సిద్దారం గ్రామం లో పొంగులేటి, మువ్వా ముఖ్య అనుచరులైన వెంపాటి శివ, సతీష్ ఆహ్వానం మేరకు వారి ఇంటివద్ద ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# మోరంపూడి అనిల్ ని పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: సిద్దారం గ్రామం లో మోరంపూడి ప్రసాద్ కుమారుడు మోరంపూడి అనిల్ ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# సింగరేణి సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఏఐటియుసి నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 30 (అక్షరం న్యూస్ )

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ పరిధిలో హాస్పటల్ ఏరియా సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం నాడు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్ ల చేతుల మీదుగా యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అడిగిన వెంటనే నాణ్యమైన యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేసిన కాంట్రాక్టర్ శ్రీ వి ఎస్ సాయి ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ రక్షణతో కూడిన దుస్తులను,రక్షణ పరికరాలను ఎప్పటికప్పుడు అందివ్వాలని కోరారు. వానలకు,ఎండలకు,చలికి, దుమ్ముదులికి గురికాకుండా, అనారోగ్యం పాలు కాకుండా రక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి మల్సూర్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిజెఎఫ్ రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి..






- తెలంగాణ కోసం పోరాడిన ప్రతి జర్నలిస్ట్ ఆహ్వానితులే...
- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001, మే 31న అల్లం నారాయణ సార్ సారధ్యంలో 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరం'గా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని 2001 నుండి 2014 వరకు అనేక పోలీస్ కేసులు, లాఠీ దెబ్బలు, జైలు పాలైనప్పటికీ పోరాటం ఆపకుండా తెలంగాణను సాదించుకున్నాం అన్నారు. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో హైదరాబాదులో శనివారం జరిగే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్టులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. టిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ సార్ సారధ్యంలో తెలంగాణ జర్నలిస్టులకు నలభై కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, భార్యలకు పెన్షన్, చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం ఇలా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం జర్నలిస్టులు రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని ఖమ్మం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, బైపాస్ రోడ్డు, డిఆర్డీఏ, బస్ డిపో మీదుగా మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రేపు హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరును. జర్నలిస్టులు సమయపాలన పాటించి రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విజేత, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, అమరవరపు కోటేశ్వరరావు, కాపర్తి నరేందర్, టీఎస్ చక్రవర్తి, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, ఉత్కంఠం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, పాశం వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మూల జీవన్ రెడ్డి, మోహన్, కిరణ్, సాయి, ఏబీఎన్ సాయి, పానకాలరావు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, యాదగిరి, గిరి, వెంపటి నాయుడు, పెంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# సుజాతనగర్ నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ / మే 29 (అక్షరం న్యూస్)

సుజాత నగర్ మండల ఎమ్మార్వో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో స్వాగతం పలికిన పలు ప్రజాసంఘాల, జర్నలిస్టు సంఘాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకులు చాట్ల హనుమంతరావు మాట్లాడుతూ సుజాత నగర్ ప్రాంతంలో అనేక పేద నిరక్షరాస్యులు వారి వివిధ అవసరాల నిమిత్తం తమని స్వయంగా కలిసే ధైర్యం చేయలేక దళారులను ఆశ్రయించడం వల్ల పేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని దోపిడీలకు అవకాశం ఏర్పడుతుందిని కావున తమరు సహృదయంతో స్వీకరించి వెంటనే పరిష్కరించాలని తద్వారా దారులకు అడ్డుకట్ట వేసి సుపరిపాలన చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొలితరం ఎమ్మార్పీఎస్ నాయకులు చాట్ల హనుమంతరావు, ప్రముఖ విద్యావేత్త అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాకటి బాబు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ, మీడియా అధ్యక్షులు కత్తి బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు కాకటి సర్వయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సీతారాములు తదితరులు పాల్గొని ఎమ్మార్వో ని శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

# షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర ఆపాలి...



**సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ .**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 30 సుజాతనగర్ (అక్షరం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకై యువతి యువకులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని .ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని %దీ=వా% పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ లేనియెడల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించినారు.

# బాల రామయ్య కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: సిద్దారం గ్రామం లో ఇటీవల మరణించిన బాల సుధాకర రావు, భాస్కర రావు తండ్రిగారైన బాల రామయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టీజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం.

- ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర కృషి.
- త్రాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నాం.
- ప్రాధ్యాన్యతా క్రమంలో అభివృద్ధి నిధుల కేటాయింపు జరుగుతుంది.
- ఉమ్మడి చుంచుపల్లి జిపిలో రూ.3.58కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం /చుంచుపల్లి / మే 29/అక్షరం న్యూస్ – : అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సహాకారం, సమిష్టి కృషితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్, వెంకటేశ్వర కాలనీ, రామాంజనేయ కాలనీ, ఎన్ కె నగర్, నంద తండా గ్రామపంచాయతీల పరిధిలో రూ. 3. 58కోట్ల ఈజీఎస్, సబ్ ప్లాన్ నిధులతో చేపట్టనున్న రోడ్లు డ్రైనేజి పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిని శంకుస్థాపన, ప్రారంభోత్సవ సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజావసరాలను గుర్తించి నిధుల మంజూరుకు కృషి జరుగుతోందని ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించామని, కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీలు వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి అధికారులతోపాటు, ప్రజలు ద్రుష్టి సారించాలని, నాణ్యతతో పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో శుభాషిణి, ఎమ్మార్వో కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సత్యనారాయణ, నాగేందర్, రాయల వెంకటేశ్వర్లు, రవి, నర్సింహారావు, గుప్తా, వసంత, శ్రీనివాసరెడ్డి, రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు పొలమూరి శ్రీను, జక్రయ్య, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, రాంజీ, పౌల్, శ్రీనివాసరెడ్డి, బిక్కసాని నాగేశ్వర్రావు, నాని, అజయ్, బషీర్, యాకూబి, రతన్, వేదాద్రి, యాంద్ర మహేష్, నగేష్, , జమలయ్య, కృష్ణయ్య, రాజేష్, వీరు, కొండా ప్రసాద్, సూరమ్మ, కిట్టు, పిడుగు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: లంకపల్లి గ్రామం లో ఉన్నటువంటి తమ వ్యవసాయ క్షేత్రం లో సాగుచేస్తున్నటువంటి పామ్ ఆయిల్ మరియు కొబ్బరి తోటలను టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు..


## బాల రామయ్య కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 30 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: సిద్దారం గ్రామం లో ఇటీవల మరణించిన బాల సుధాకర రావు, భాస్కర రావు తండ్రిగారైన బాల రామయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టీజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# గత చిత్రాలకూ గద్దర్ అవార్డులు

### 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక



తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు– సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు– తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.

2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి.

2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటిరెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటో

మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో

ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్

ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.

### ఆరు ప్రత్యేక అవార్డులివే..

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ

పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం

బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్

నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు

కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ


రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

### జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్

తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేత లను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీల కు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు.

ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.




# ముగ్గురు హీరోల భైరవం

### తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు– శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు–కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు–కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడి యన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది. సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలి వేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ఫ్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్‌కి నచ్చే ఎంట్టంల్గ÷నర్ ని ఇవ్వగలిగాడు.

## మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

### కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ–రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం‘ అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609